# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం — తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 82 శనివారం 20-12-2025 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
రిపోర్టర్లు కావలెను
- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు
Contact No: 98497 07349


## గర్భిణి మృతదేహాన్ని ఊర్లోకి రానివ్వని గ్రామస్తులు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొమ్మిది నెలల గర్భిణి లలిత గుండెపోటుతో మరణించింది. అయితే, 'గ్రామ కీడు' అనే మూఢనమ్మకంతో గ్రామస్తులు ఆమె మృతదేహాన్ని ఊర్లోకి రానివ్వలేదు. ఓ రాజకీయ నాయకుడి అండతో కొందరు అడ్డుపడటంతో.. భర్త తన భార్య అంత్యక్రియలను ఊరి పొలిమేరల్లోనే చేయాల్సి వచ్చింది. ఆధునిక యుగంలోనూ మూఢనమ్మకాలు ఎంతటి అమానవీయతకు దారితీస్తాయో చెప్పే హృదయవిదారక ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో వెలుగుచూసింది. ప్రాణం పోసే తల్లి, పుట్టబోయే బిడ్డతో సహా విగతజీవిగా మారితే.. కనీసం ఆమె సొంత గూటికి తీసుకెళ్లేందుకు గ్రామస్తులు ఒప్పుకోలేదు. 'గ్రామ కీడు' అనే సాకుతో గర్భిణి మృతదేహాన్ని ఊర్లోకి రాకుండా అడ్డుపడటం నాగరిక సమాజం తలదించుకునేలా చేస్తోంది. వివరాల్లోకి వెళితే... లింగగూడెం గ్రామానికి చెందిన లలిత తొమ్మిది నెలల నిండు గర్భిణి. మరో ప్రాణానికి జన్మనివ్వాల్సిన ఆమె.. ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై ఖమ్మం ఆసుపత్రిలో కన్నుమూసింది. ఆమె మరణంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోగా.. కనీసం అంత్యక్రియలైనా గౌరవంగా నిర్వహించుకుందామన్న ఆశకు మూఢనమ్మకాలు అడ్డుగోడగా నిలిచాయి. ఊరికి చేరాల్సిన మృతదేహాన్ని గ్రామ శివారులోనే అడ్డుకోవడం అత్యంత దారుణం. గర్భిణి మృతదేహాన్ని గ్రామంలోకి తీసుకొస్తే ఊరికి అరిష్టం జరుగుతుందన్న అంధవిశ్వాసంతో.. కొంతమంది గ్రామస్థులు అమానుషంగా ప్రవర్తించారు. స్థానికంగా ఉండే ఓ రాజకీయ నాయకుడు, అతడి అండతో కొందరు వ్యక్తులు లలిత కుటుంబ సభ్యులను అడ్డుకుని శవాన్ని లోపలికి రానివ్వబోమని తేల్చిచెప్పారు. విగతజీవిగా ఉన్న భార్యను, పుట్టని బిడ్డను చూసుకుని కుమిలిపోతున్న ఆ భర్తకు, ఊరి పొలిమేరల్లో టెంట్ వేసి రోడ్డుపైనే భార్య మృతదేహాన్ని ఉంచాల్సిన దుస్థితి కల్పించారు. చివరకు మల్లన్న వాగు సమీపంలోని శ్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు ముగిశాయి. చదువు, విజ్ఞానం పెరుగుతున్నా.. మనిషి టెక్నాలజీలో దూసుకెళ్తూ అంతరిక్షంలోకి అడుగుపెడుతున్నా.. ఇంకా ఇలాంటి మూఢనమ్మకాలతో మనుషుల మధ్య గోడలు కట్టడం శోచనీయం. ఒక గర్భిణి మరణిస్తే ఆమెకు గౌరవం ఇవ్వాల్సింది పోయి.. అపశకునంగా చూడటం సమాజంలోని నైతిక పతనాన్ని సూచిస్తోంది. తన కుటుంబాన్ని మానసిక క్షోభకు గురిచేసి, అంత్యక్రియలను అడ్డుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం కన్నీటితో డిమాండ్ చేస్తోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కేవలం చట్టాలే కాదు, మనుషుల ఆలోచనా విధానంలోనూ మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అవయవ దానంలో టాప్..



అవయవ దానంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉన్నా.. గత ఐదేళ్లలో వెయిటింగ్ లిస్టులో ఉన్న 113 మంది రోగులు సరైన సమయంలో అవయవాలు అందక మరణించడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజల్లో అవగాహన లోపం, బ్రెయిన్ డెడ్ అయినప్పుడు కుటుంబ సభ్యుల భావోద్వేగాలు అవయవ దానానికి ఆటంకాలుగా మారుతున్నాయి. సామాజిక బాధ్యతగా అవయవ దానాన్ని చూడాలని, ముందుగానే ప్రతిజ్ఞ చేసి కుటుంబ సభ్యులతో చర్చించాలని నిపుణులు సూచిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం అవయవ దానంలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తున్నప్పటికీ.. మరోవైపు వెయిటింగ్ లిస్టులో ఉన్న రోగుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత ఐదేళ్లలో (2020–2024) సరైన సమయంలో అవయవాలు అందక తెలంగాణలో సుమారు 113 మంది రోగులు ప్రాణాలు కోల్పోయినట్లు నేషనల్ రిజిస్ట్రీ పోర్టల్ డేటా వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'జీవన్‌దాన్' కార్యక్రమం జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్న తరుణంలో ఈ గణాంకాలు బయటకు రావడం గమనార్హం. పార్లమెంటులో సమర్పించిన నివేదిక ప్రకారం.. అవయవ మార్పిడి కోసం నిరీక్షిస్తూ మరణిస్తున్న వారి సంఖ్యలో 19 ప్రధాన రాష్ట్రాల్లో తెలంగాణ ఏడవ స్థానంలో ఉంది. ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఈ సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ.. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి, కర్ణాటకలో ఎనిమిది మరణాలు మాత్రమే నమోదు కావడం గమనార్హం. ప్రస్తుతం తెలంగాణలో 4 ప్రభుత్వ ఆసుపత్రులు, 37 ప్రైవేట్ ఆసుపత్రులు జీవన్‌దాన్ కింద నమోదై ఉన్నాయి. ఏటా రాష్ట్రంలో సుమారు 7,500 నుంచి 8,000 వరకు అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో వైద్య మౌలిక సదుపాయాలు, నిపుణులైన వైద్యులు ఉన్నప్పటికీ ప్రజల్లో అవగాహన లోపమే అతిపెద్ద సవాలుగా మారుతోందని జీవన్‌దాన్ ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. జీవన్‌దాన్ ప్రారంభమైన 12 ఏళ్ల చరిత్రలో అవయవ మార్పిడి ద్వారా ప్రాణాలు పొందిన రోగుల బంధువుల్లో ఒక్కరు కూడా తిరిగి అవయవ దానానికి ప్రతిజ్ఞ చేయకపోవడం విచారకరమని అధికారులు పేర్కొన్నారు. బ్రెయిన్ డెడ్ సంభవించినప్పుడు కుటుంబ సభ్యులు భావోద్వేగాలకు లోనై అవయవ దానానికి అంగీకరించకపోవడం వల్ల అనేక ప్రాణాలు పోతున్నాయి. అవయవ దానాన్ని కేవలం వైద్యపరమైన అంశంగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా చూడాలని హెల్త్‌కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (ఎ=ణూా) అధ్యక్షుడు డాక్టర్ బండారి రాజ్‌కుమార్ సూచిస్తున్నారు. స్కూళ్లు, కాలేజీలు, మతపరమైన సంస్థల ద్వారా క్షేత్రస్థాయిలో అవగాహన పెంచాలని ఆయన కోరారు.

## కౌంటింగ్ ఏజెంట్ పై దాడి



### 18 మంది పై బైండోవర్ కేసు నమోదు

### ఎస్సై చలిగంటి నరేష్

గరిడేపల్లి,డిసెంబర్ 19( క్రైమ్ కౌంటర్) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో స్థానిక ఎన్నికల కౌంటింగ్ ఏజెంట్ పై జరిగిన దాడి కేసులో 18 మంది పై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు. బుధవారం రోజు జరిగిన ఘర్షణలో ఎడవెల్లి చంద్రారెడ్డి అనే మాజీ సర్పంచ్ కౌంటింగ్ ఏజెంట్ గా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా టిఆర్ఎస్ పార్టీ ఓటమిని అంగీకరించలేక కౌంటింగ్ ఏజెంట్ గా ఉన్నటువంటి యడవల్లి చంద్రారెడ్డి పై టిఆర్ఎస్ అభ్యర్థి కుటుంబ సభ్యులు, కొందరు స్థానిక మరియు స్థానికేతరులు అయినా అల్లరిమూకలను వెంటబెట్టుకొని కౌంటింగ్ హాల్ పై దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో గాయపడిన ఎడవెల్లి చంద్రారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పది మంది పై కేసు నమోదు చేసి అదేవిధంగా సోషల్ మీడియాలో వాట్సాప్ ఇన్‌స్టాగ్రామ్ లలో ఫేక్ న్యూస్ క్రియేట్ చేసిన మరికొంత మందిని మొత్తం 18 మందిని శుక్రవారం రోజు హుజూర్నగర్ ఆర్డీవో ముందు బైండోవర్ చేయడం జరిగిందని గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపినారు.

## మంత్రి పదవిపై కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

తెలంగాణ కేబినెట్ విస్తరణపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఆసక్తి రేపుతున్నాయి. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఇప్పటివరకు రెండు సార్లు విస్తరణ జరిగింది. తొలుత 12 మంది ఉండగా.. మొదటి విడతలో గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి చేరారు. ఆ తర్వాత మహమ్మద్ అజారుద్దీన్ రాకతో మొత్తం మంత్రుల సంఖ్య 16కి చేరింది. గరిష్టంగా 18 మందికి అవకాశముండగా.. ఇంకా రెండు ఖాళీలు మిగిలి ఉన్నాయి. తన సోదరుడు మంత్రిగా ఉన్నప్పటికీ, అధిష్టానం హామీ మేరకు ఆ రెండు బెర్తుల్లో ఒకటి తనకు దక్కుతుందని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి కళ్లు ఆ రెండు ఖాళీ మంత్రి పదవుల పైనే ఉన్నాయి. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. తన పట్ల అదృష్టం తలుపు తడితే త్వరలోనే మంత్రి పదవి వస్తుందని.. అప్పటి వరకు వేచి చూస్తానని ఆయన అనడం వెనుక అధిష్టానం నుండి ఏదైనా గ్రీన్ సిగ్నల్ వచ్చిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుండి ఇప్పటి వరకు రెండు సార్లు మంత్రి వర్గ విస్తరణ జరిగింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం తెలంగాణ అసెంబ్లీ బలాన్ని బట్టి గరిష్టంగా 18 మంది మంత్రులు ఉండవచ్చు. మొదట సీఎంతో పాటు.. 11 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మొత్తం సంఖ్య 12 కి చేరింది. తర్వాత సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేస్తూ ముగ్గురు కొత్త మంత్రులను కేబినెట్‌లోకి తీసుకున్నారు. అందులో.. గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరికి మంత్రి పదవులు దక్కాయి. ఆ తర్వాత మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ ను మంత్రిగా నియమించడంతో మంత్రివర్గ సంఖ్య 16 కి పెరిగింది. ప్రస్తుతం కేబినెట్‌లో ఇంకా రెండు ఖాళీలు ఉన్నాయి. ఈ రెండు స్థానాల కోసం కాంగ్రెస్ పార్టీలో భారీ స్థాయిలో పోటీ నెలకొంది. రాజగోపాల్ రెడ్డి మొదటి నుంచీ ఈ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఒకే కుటుంబం నుండి ఇద్దరు మంత్రులు ఉండకూడదనే వాదనను రాజగోపాల్ రెడ్డి తిప్పికొడుతున్నారు. క్రికెట్‌లో ఇర్ఫాన్ పఠాన్, యూసుఫ్ పఠాన్ ఇద్దరూ దేశం కోసం ఆడలేదా అని ప్రశ్నిస్తూ.. తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉన్నా తనకు పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.పార్టీలో చేరే సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అధిష్టానాన్ని కోరుతున్నారు. అయితే సామాజిక సమీకరణాలు, జిల్లాల వారీ ప్రాతినిధ్యం దృష్ట్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ రెండు స్థానాలను ఎవరితో భర్తీ చేస్తారనేది సస్పెన్స్‌గా మారింది. తెలంగాణ కేబినెట్‌లో ఇంకా మైనార్టీ వర్గానికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ ఉంది. అలాగే హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ వంటి జిల్లాల నుండి మంత్రులు లేరు.ముదిరాజ్ సామాజిక వర్గం నుండి వాకిటి శ్రీహరిని, మాల మరియు మాదిగ వర్గాల నుండి వివేక్, లక్ష్మణ్‌లను తీసుకోవడం ద్వారా ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చింది. మిగిలిన రెండు స్థానాల్లో ఒకటి రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తే.. మరొకటి మైనార్టీ లేదా మహిళా కోటాలో వెళ్లే అవకాశం కనిపిస్తోంది. రాజగోపాల్ రెడ్డి ధీమాను చూస్తుంటే.. తదుపరి విస్తరణలో ఆయనకు చోటు ఖాయమనే ప్రచారం జరుగుతోంది. కానీ కాంగ్రెస్ రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టమే మరి.




File Photo

## క్రిస్మస్ సెలవులు వచ్చేశాయ్..



విద్యార్థులకు ఇది ఎగిరి గంతేసే వార్త.. క్రిస్మస్ సెలవులు ప్రకటించారు. డిసెంబర్ 25, 26 క్రిస్టమస్, బాక్సింగ్ డే సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అయితే క్రిస్టియన్ మైనారిటీ స్కూళ్లకు మాత్రం 5 రోజుల సెలవులు వచ్చే అవకాశం ఉంది అంటున్నారు. గతంలో క్రిస్మస్ సందర్భంగా వారం నుంచి పది రోజులు సెలవులు ఇచ్చే వారు. అయితే ఈసారి అవి చాలా వరకు తగ్గిపోయాయి. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. సెలవులు అంటే ఇష్టం లేని విద్యార్థులుంటారా.. అయితే కొన్నికొన్ని నెలల్లో అసలు సెలవులే రావు. కొన్ని నెలల్లో కచ్చితంగా వచ్చే సెలవులు ఉంటాయి. డిసెంబర్‌లో విద్యార్థులకు కచ్చితంగా సెలవులు ఉంటాయి. అవే క్రిస్మస్ సెలవులు. గతంలో ప్రతి స్కూల్‌కి వారం నుంచి పది రోజులు క్రిస్మస్ సెలవులు ఇచ్చేవారు. అయితే, గత కొన్నాళ్లుగా క్రిస్మస్ సెలవులను తగ్గిస్తూ వస్తున్నారు. ఇదిలా ఉంటే, ఈ సంవత్సరం క్రిస్మస్ సెలవులు ప్రకటించారు. చాలా వరకు స్కూళ్లకు రెండు రోజులు మాత్రమే సెలవు ఉంటుండగా... కొన్ని పాఠశాలలకు మాత్రం 5 రోజులు సెలవులు ఇచ్చారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగ జరుపుకుంటారు. ఆ రోజు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు అన్నిటికీ సెలవు ఉంటుంది. అయితే, క్రిస్మస్ మరుసటి రోజు కూడా స్కూళ్లకు సెలవు ప్రకటించారు. డిసెంబర్ 26వ తేదీన బాక్సింగ్ డే సందర్భంగా స్కూళ్లకు సెలవులు ప్రకటిస్తున్నారు. డిసెంబర్ 25 (క్రిస్మస్)డిసెంబర్ 26 (బాక్సింగ్ డే)మధ్యలో డిసెంబర్ 27, శనివారం కొందరికి పాఠశాల ఉంటుంది, కొందరికి ఉండదు, కొందరికి హాఫ్ డే ఉంటుంది. ఈ క్రమంలో శనివారం మినహాయిస్తే, డిసెంబర్ 28వ తేదీ ఆదివారం కూడా స్కూళ్లకు సెలవులు ఉన్నాయి. అయిత క్రిస్టియన్ మిషనరీ స్కూళ్లకు ఈ సెలవుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఆ స్కూళ్లకు ఏకంగా 5 రోజులు సెలవులు వచ్చేందుకు అవకాశం ఉంది. క్రిస్టియన్ మిషనరీ స్కూళ్లకు డిసెంబర్ 24 నుంచి డిసెంబర్ 28 వరకు సెలవులు ఇచ్చేందుకు అవకాశం ఉంది. హైదరాబాద్ వ్యాప్తంగా స్కూళ్లకు డిసెంబర్ 24వ తేదీ నుంచే క్రిస్మస్ సెలవులు రానున్నాయి. దీనికి ముందుగానే పాఠశాలలో (ఫార్మేటివ్ అసెస్‌మెంట్ ) పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు డిసెంబర్ 23వ తేదీకి ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ మరుసటి రోజు నుంచే స్కూళ్లకు సెలవులు ప్రకటించనున్నారు. ఇక 2026 ఫిబ్రవరి నెలలో (ఫైనల్ ఎగ్జామ్స్) కూడా నిర్వహిస్తారు.తెలంగాణ ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం డిసెంబర్ 24వ తేదీన నుంచి క్రిస్మస్ పండుగ వేడుకలు జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఆ రోజు నుంచే స్కూళ్లకు సెలవు ప్రకటిస్తారు. ఈ రెండు రోజుల కాకుండా.. అదనంగా వచ్చే సెలవుల గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## తెలంగాణ మొత్తం మీద ఈ ఊరి సర్పంచ్ చాలా స్పెషల్..




తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారిస్తే.. వికారాబాద్ జిల్లా పూడూరు సర్పంచ్ మాత్రం దేశ రక్షణలో కీలక పాత్ర పోషించే ముఖ్య ప్రాజెక్టులో భాగం కానున్నారు. నావికాదళానికి చెందిన అత్యంత వ్యూహాత్మక కమ్యూనికేషన్ స్టేషన్ నిర్మాణంలో పూడూరు సర్పంచ్ నిర్ణయాలు కీలకం కానున్నాయి. ఈ ప్రాజెక్టుతో పాటు, గ్రామ సమస్యలపై కూడా కొత్త సర్పంచ్ దృష్టి సారించాల్సి ఉంది. తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. మరో మూడు రోజుల్లో కొత్తగా ఎన్నికైన సర్పంచులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించగా, కొత్తగా ఎన్నికైన సర్పంచులు ప్రారంభంలో గ్రామాల్లోని సమస్యలపై దృష్టి సారించాల్సి ఉంటుంది. మురుగుకాల్వల ఏర్పాటు, తాగునీరు వంటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులంతా గ్రామ సమస్యలకే పరిమితమైతే, ఒక సర్పంచ్ మాత్రం దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన రక్షణ రంగ ప్రాజెక్టులో భాగం కానున్నారు. ఈ ప్రాజెక్టులో సర్పంచ్ నిర్ణయాలు కూడా కీలకం కానున్నాయి. ఇంతకు ఆ గ్రామ పంచాయతీ ఏదంటే పూడూరు.వికారాబాద్ జిల్లాలోని పుడూరు సర్పంచ్ ఎన్నికలు ఒక సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల కంటే చాలా ఎక్కువ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అందుకు ముఖ్య కారణం... దేశ రక్షణ వ్యవస్థలో కీలకమైన ఒక ప్రాజెక్టుకు సంబంధించిన నిర్ణయాలు ఇప్పుడు పుడూరు సర్పంచ్ చేతిలో ఉన్నాయి.పూడూరు గ్రామం, దమగుండం అటవీ ప్రాంతంలో ఉంది. ఇక్కడ భారత నావికాదళానికి చెందిన 'వెరీ లో ఫ్రీక్వెన్సీ' కమ్యూనికేషన్ స్టేషన్ నిర్మాణంలో ఉంది. ఇది చాలా సున్నితమైన, వ్యూహాత్మకమైన ప్రాజెక్టు. ఈ వీ ల్ ఫ్ స్టేషన్ నిర్మాణంలో, పుడూరు సర్పంచ్ కీలకమైన వ్యక్తిగా వ్యవహరించాల్సి ఉంటుంది. ప్రాజెక్టు ముందుకు సాగాలంటే చాలా సందర్భాల్లో సర్పంచ్ అనుమతి, ఆమోదాలు, సంతకాలు అవసరం. అంటే, కేంద్ర ప్రభుత్వంతో పాటు, గ్రామ పంచాయతీ కూడా ఈ ప్రాజెక్టులో భాగస్వామి అవుతుంది.ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా... రక్షణ మంత్రిత్వ శాఖ, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖల నుండి అనుమతులు వచ్చినప్పటికీ... సర్పంచ్ ఆమోదం కూడా తప్పనిసరి. ఉన్నత స్థాయి రక్షణ, పర్యావరణ అధికారులతో సమన్వయం చేసుకోవడం కూడా పూడూరు సర్పంచ్ బాధ్యతల్లో భాగం. ఈ వీ ల్ ఫ్ స్టేషన్ ప్రాజెక్టుకు సుమారు 3,200 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. దీనిని దాదాపు 2,900 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. నావికాదళానికి చెందిన సుదూర కమ్యూనికేషన్ సామర్థ్యాలను, ముఖ్యంగా కష్టమైన సముద్ర పరిస్థితుల్లో పనిచేసే సబ్‌మెరైన్లతో సురక్షితమైన సమాచార మార్పిడిని మెరుగుపరచడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ ప్రాజెక్టుకు నవంబర్ 2024లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో శంకుస్థాపన చేశారు.అయితే, ఈ ప్రాజెక్టు పూడూరు, దాని చుట్టుపక్కల గ్రామాల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. ప్రాజెక్ట్ కోసం లక్ష చెట్లు నరికివేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల తమ జీవన విధానంలో మార్పులు వస్తాయని భయపడుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి పూడూరు కొత్త సర్పంచ్ ఖిజర్ పాషాపైనే ఉంది.

## దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం..



సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు ఊరటనిస్తూ 400కు పైగా ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. అందులో 124 రైళ్లను నెల రోజుల ముందే అందుబాటులోకి తీసుకురావడం విశేషం. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి మార్గాల్లో డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ఈ ప్రత్యేక సేవలు జనవరి 24 వరకు కొనసాగుతాయి. ఈ రైళ్లలో అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. సికింద్రాబాద్ స్టేషన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. సుమారు 30 లక్షల మంది ఈసారి రైళ్లలో ప్రయాణించే అవకాశం ఉందని అంచనా. సంక్రాంతి సంబరాల వేళ తమ సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల కోసం దక్షిణ మధ్య రైల్వే భారీ ఏర్పాట్లు చేస్తోంది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది ముందస్తుగానే ప్రణాళికలు సిద్ధం చేయడం విశేషం. భాగ్యనగరం నుండి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య ఏటికేడాది పెరుగుతున్న తరుణంలో.. ఈసారి ఆ సంఖ్య ముప్పై లక్షలు దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.గతంలో పండుగకు కొద్ది రోజుల ముందు మాత్రమే ప్రత్యేక రైళ్లను ప్రకటించే సంప్రదాయం ఉండేది. కానీ ఈసారి ప్రయాణికుల సౌకర్యార్థం నెల రోజుల ముందే 124 ప్రత్యేక రైళ్లను పట్టాలెక్కించారు. జనవరి 24 వరకు విడతల వారీగా మొత్తం నాలుగు వందలకు పైగా రైళ్లు నడపనున్నారు. గత ఏడాది కూడా ఇటువంటి ఏర్పాట్లు చేసినప్పటికీ.. అప్పుడు సుమారు 250 రైళ్లతోనే సరిపెట్టారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఈసారి ఆ సంఖ్యను గణనీయంగా పెంచారు. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి వంటి నగరాలకు వెళ్లే మార్గాల్లో టిక్కెట్ల గిరాకీ విపరీతంగా ఉండటంతో.. ఆయా మార్గాల్లో అదనపు రైళ్లను నడుపుతున్నారు. సాధారణంగా సంక్రాంతి పండుగను ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. కోడి పందేల్ల దగ్గర నుంచి ఆయా గ్రామాల్లోని వివిధ రకాల ఆటలతో సందడి సందడిగా ఉంటుంది. అందుకే .. హైదరాబాద్ లో జాబ్ చేసే చాలా మంది తమ స్వగ్రామానికి వెళ్లేందుకు ఇష్టపడుతుంటారు. చాలా మంది ట్రైన్లలో వెళ్లేందుకు ఇష్టపడుతుండటంతో.. రైళ్లన్నీ ఫుల్ అయిపోతున్నాయి. వాటికి అనుగుణంగానే అధికారులు అదనపు రైళ్లను నడుపుతున్నారు.దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ప్రత్యేక రైళ్లలో సాధారణ చార్జీల కంటే కొంత అదనపు చార్జీలు వసూలు చేస్తారు. ముందస్తు బుకింగ్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే బెర్తులన్నీ భర్తీ అవుతుండటంతో.. వెయిటింగ్ లిస్ట్ లో ఉన్న వారి సంఖ్యను బట్టి మరిన్ని రైళ్లను పెంచే ఆలోచనలో ఉన్నారు.సికింద్రాబాద్ స్టేషన్ లో ప్రస్తుతం ఆధునీకరణ పనులు జరుగుతున్నప్పటికీ.. పండుగ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టారు. ప్రతిష్టాత్మకమైన ఈ పండుగ వేళ ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవడమే లక్ష్యంగా రైల్వే యంత్రాంగం నిరంతరం పని చేస్తోంది.

## ఆక్రమణలు గుర్తించేందుకు మరింత పక్కాగా హైడ్రా..



హైదరాబాద్ పాతబస్తీలో అక్రమార్కుల చెరలో ఉన్న సుమారు రూ. 400 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు పకడ్బందీగా స్వాధీనం చేసుకున్నారు. సర్వే నంబర్ 28లోని మొత్తం 9.11 ఎకరాల్లో.. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న రెండు ఎకరాలను వదిలేసి, మిగిలిన ఏడు ఎకరాల ఖాళీ స్థలాన్ని కాపాడారు. వాస్తవానికి ఇది ఒక చెరువు అని, కబ్జాదారులు దీనిని మట్టితో పూడ్చి ప్లాట్లుగా మార్చేందుకు ప్రయత్నించారని అధికారులు గుర్తించారు. పోలీసుల సమక్షంలో అక్రమ ప్రహరీలను కూల్చివేసి.. ప్రభుత్వ బోర్డులు, ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగరంలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (న్ణ=ూూా) తాజాగా పాతబస్తీలో ఒక సంచలన విజయాన్ని నమోదు చేసింది. కబ్జాదారుల చెరలో ఉన్న దాదాపు ఏడు ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని అధికారులు పకడ్బందీగా స్వాధీనం చేసుకున్నారు. ప్రజా ఆస్తులను కాపాడటంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఈ చర్య ద్వారా ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది.పాతబస్తీలోని సర్వే నంబర్ 28లో మొత్తం 9.11 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీని బహిరంగ మార్కెట్ విలువ సుమారు నాలుగు వందల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో హైడ్రా సిబ్బంది అక్కడికి చేరుకుని.. అక్రమంగా నిర్మించిన భారీ ప్రహరీ గోడలను నేలమట్టం చేశారు. స్వాధీనం చేసుకున్న ఏడు ఎకరాల భూమి చుట్టూ వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయడమే కాకుండా.. ఇది ప్రభుత్వ భూమి అని తెలిపే హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేశారు. అదే సర్వే నంబర్‌లోని సుమారు రెండు ఎకరాల్లో ఇప్పటికే పేదలు ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నారు. అయితే.. నివాసాల జోలికి వెళ్లకుండా కేవలం ఖాళీగా ఉన్న కబ్జా భూమిని మాత్రమే హైడ్రా స్వాధీనం చేసుకోవడం విశేషం. ఈ ఆపరేషన్ చేపట్టే ముందు అధికారులు పక్కా ఆధారాలను సేకరించారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లను పరిశీలించగా.. గతంలో అక్కడ ఒక పెద్ద చెరువు ఉన్నట్లు స్పష్టంగా తేలింది. కబ్జాదారులు ఆ చెరువును మట్టితో పూడ్చివేసి, ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నించారు. గతంలో కోర్టు వీరికి ఒక కోటి రూపాయల భారీ జరిమానా విధించినప్పటికీ.. కబ్జాదారుల తీరులో మార్పు రాకపోవడంతో హైడ్రా నేరుగా రంగంలోకి దిగింది.హైడ్రా చేపట్టిన ఈ చర్యపై స్థానిక ప్రజల నుండి పెద్ద ఎత్తున ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కుమ్మరి వాడి పీస్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అక్రమంగా పూడ్చివేసిన నాలాలు, కుంటలను పునరుద్ధరిస్తే.. వర్షాకాలంలో తమ ప్రాంతానికి వరద ముప్పు తప్పుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భవానీపురం పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే అక్రమార్కులపై కేసులు కూడా నమోదయ్యాయి. ప్రభుత్వ భూములను కాపాడటం వల్ల భవిష్యత్తు తరాలకు పర్యావరణ సమతుల్యత దక్కుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

## బీభత్సం సృష్టించిన కోతులు..



తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారిస్తే.. వికారాబాద్ జిల్లా పూడూరు సర్పంచ్ మాత్రం దేశ రక్షణలో కీలక పాత్ర పోషించే ముఖ్య ప్రాజెక్టులో భాగం కానున్నారు. నావికాదళానికి చెందిన అత్యంత వ్యూహాత్మక కమ్యూనికేషన్ స్టేషన్ నిర్మాణంలో పూడూరు సర్పంచ్ నిర్ణయాలు కీలకం కానున్నాయి. ఈ ప్రాజెక్టుతో పాటు, గ్రామ సమస్యలపై కూడా కొత్త సర్పంచ్ దృష్టి సారించాల్సి ఉంది. తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. మరో మూడు రోరాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ చైతన్య భారతి పాఠశాలలో కోతులు బీభత్సం సృష్టించాయి. తరగతి గదుల్లోకి చొరబడి పుస్తకాలు.. సామగ్రిని ధ్వంసం చేయడంతో విద్యార్థుల భద్రత దృష్ట్యా యాజమాన్యం పాఠశాలకు తాత్కాలిక సెలవు ప్రకటించింది. ఈ వానర బెడదకు పరిష్కారంగా కందికట్కూర్ నూతన సర్పంచ్ విజయమ్మ ఆదర్శంగా నిలిచారు. ఆమె తన సొంత ఖర్చుతో సూర్యాపేట నుండి నిపుణులను రప్పించి, 113 కోతులను బంధించి అటవీ ప్రాంతానికి తరలించారు. మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వీడి.. ఇదే తరహాలో చర్యలు చేపట్టి కోతులు, వీధి కుక్కల నుండి రక్షణ కల్పించాలని పట్టణ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కోతుల బెడద గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. ముఖ్యంగా పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఒక ప్రైవేటు పాఠశాలలో కోతులు సృష్టించిన బీభత్సం స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. మధ్యాహ్న సమయంలో విద్యార్థులు లేని తరుణంలో తరగతి గదుల్లోకి ప్రవేశించిన వానర మూకలు.. అక్కడ ఉన్న పాఠ్యపుస్తకాలను చిందరవందర చేశాయి.చిన్నారులు ఎంతో ఇష్టంగా చదువుకునే పుస్తకాలను ముక్కలు ముక్కలుగా చించివేసి, పాఠశాల సామాగ్రిని ధ్వంసం చేశాయి. అదృష్టవశాత్తూ ఆ సమయంలో విద్యార్థులు అక్కడ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. అయితే.. కోతులు అక్కడే తిష్ట వేయడంతో భద్రతా కారణాల దృష్ట్యా పాఠశాల యాజమాన్యం తక్షణమే సెలవు ప్రకటించి పిల్లలను ఇళ్లకు పంపించివేసింది. సిరిసిల్ల పట్టణంలో కేవలం కోతులే కాకుండా వీధి కుక్కల సంచారం కూడా తీవ్ర సమస్యగా మారింది. గతంలోనే అనేకమంది చిన్నారులు కుక్కల దాడిలో గాయపడిన ఘటనలు ఉన్నాయి. ఈ సమస్యలపై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా..

## సర్పంచ్ ఎన్నికల్లో నకిలీ నోట్లు..




నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో నకిలీ నోట్ల వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. జలాల్‌పూర్ గ్రామానికి చెందిన రైతు చిన్న సాయిలు కెనరా బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు వెళ్లగా, అతని వద్ద ఉన్న రూ. 2,08,500 నగదులో 417 ఐదు వందల రూపాయల నోట్లు నకిలీవని తేలింది. ఈ నగదును సర్పంచ్ ఎన్నికల్లో ఒక అభ్యర్థి ఓటర్లకు పంపిణీ చేసినట్లు విచారణలో వెల్లడైంది. మోసపోయిన రైతుకు మద్దతుగా కొత్తగా ఎన్నికైన సర్పంచ్ వెంటనే స్పందించి.. బాధితుడికి న్యాయం జరిగేలా పోలీసులతో మాట్లాడి తక్షణ పరిష్కారం చూపారు. అలాగే గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేశారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో వెలుగుచూసిన నకిలీ నోట్ల వ్యవహారం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఒక రైతు తన పంట రుణాన్ని చెల్లించేందుకు బ్యాంకుకు వెళ్లడంతో ఈ భారీ కుంభకోణం బయటపడింది. నిజామామాద్ జిల్లా వర్ని మండలం జలాల్‌పూర్ గ్రామానికి చెందిన నరెడ్ల చిన్న సాయిలు అనే రైతు.. గతంలో తాను తీసుకున్న పంట రుణాన్ని తీర్చాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం రూ. 2,08,500 నగదుతో స్థానిక కెనరా బ్యాంకుకు చేరుకున్నాడు.నగదును కౌంటర్‌లో అందజేయగా.. బ్యాంకు అధికారులు ఆ నోట్లను లెక్కిస్తుండగా వాటిపై అనుమానం కలిగింది. నిశితంగా పరిశీలించిన అధికారులు.. ఆ కట్టలో ఉన్న మొత్తం 417 ఐదు వందల రూపాయల నోట్లు నకిలీవని నిర్ధారించారు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.. పోలీసులు రైతును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ దొంగ నోట్లకు , ఇటీవలే ముగిసిన సర్పంచ్ ఎన్నికలకు దగ్గరి సంబంధం ఉన్నట్లు తేలింది. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఒక అభ్యర్థి ఈ నకిలీ నోట్లను భారీగా పంపిణీ చేసినట్లు సమాచారం. సదరు రైతు తన ధాన్యాన్ని బ్రోకర్ల ద్వారా విక్రయించగా.. వారు ఈ దొంగ నోట్లను అతడికి అంటగట్టినట్లు తెలుస్తోంది. ఇవే డబ్బులను ఆ గ్రామంలోని ఓటర్లకు పంచినట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలియగానే ఓటు కోసం నోటు తీసుకున్న ఓటర్లలో గుబులు మొదలైంది. తమ వద్ద ఉన్నవి కూడా నకిలీ నోట్లేమోనని జలాల్‌పూర్ ప్రజలు లబోదిబోమంటున్నారు.ఈ సంక్షోభ సమయంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించారు. నిరక్షరాస్యుడైన రైతు చిన్న సాయిలు మోసపోయాడని గ్రహించిన సర్పంచ్..

## రైతులకు భారీ శుభవార్త..



తెలంగాణ ప్రభుత్వం వరి సన్న రకాలు సాగు చేసిన రైతులకు శుభవార్త చెప్పింది. ఎన్నికల హామీ మేరకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఇందుకోసం ప్రభుత్వం రూ.649 కోట్ల నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీని ద్వారా సుమారు 24 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఈ నగదు సోమవారం నుంచి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ కానుంది. కొనుగోలు కేంద్రాల్లో సన్నాలు విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు ఈ బోనస్ అదనంగా అందుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల సంక్షేమం దిశగా మరో భారీ అడుగు వేసింది. ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన సన్న వడ్ల బోనస్సం పిణీకి ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. గత కొన్నాళ్లుగా ఎదురుచూస్తున్న సుమారు 24 లక్షల మంది రైతులకు ఈ నిర్ణయంతో నేరుగా లబ్ధి చేకూరనుంది. వరి సన్న రకాలు సాగు చేసిన వారికి క్వింటాకు అదనంగా రూ.500 చొప్పున చెల్లించేందుకు ప్రభుత్వం రూ.649 కోట్ల నిధులను చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, ఆర్థిక శాఖ సమన్వయంతో ఈ నగదు బదిలీ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభం కానుంది. రైతులు పండించిన సన్న రకాలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన తర్వాత, వారి వివరాలను పరిశీలించి నేరుగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. కనీస మద్దతు ధర కు అదనంగా క్వింటాకు రూ.500 చొప్పున ఈ బోనస్ అందుతుంది. ప్రభుత్వం నిర్దేశించిన 33 రకాల సన్న బియ్యం రకాలను పండించిన రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ధాన్యంలో తేమ శాతం , గింజ నాణ్యతను బట్టి ఈ బోనస్ ఖరారు చేస్తారు. గత కొంతకాలంగా బోనస్ చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేసిన రైతులకు ఈ తాజా నిర్ణయం పెద్ద ఊరటనిచ్చింది. పంట పెట్టుబడి పెరిగిపోయి ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ అదనపు రూ.500 తోడుగా నిలవనుంది.బోనస్ ప్రకటించడంతో భవిష్యత్తులో దొడ్డు రకం కంటే సన్న రకాల సాగు వైపు రైతులు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఒకవేళ సోమవారం నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రక్రియలో మీ ఖాతాలోకి నగదు జమ కాకపోతే, రైతులు కింది జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మీ బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ అయి ఉందో లేదో సరిచూసుకోవాలి. పౌర సరఫరాల శాఖ వెబ్‌సైట్‌లోని 'ఫార్మర్ కార్నర్' లో ఫిర్యాదు నమోదు చేయవచ్చు. లేదా మండల వ్యవసాయ అధికారి లేదా కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జ్‌ను సంప్రదించి సమాచారం పొందవచ్చు.




## అత్యంత ఖరీదైన భారతీయ ప్లేయర్లు




ఇటీవల అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎల్ 2026 మినీ వేలంలో కామెరాన్ గ్రీన్‌ను రూ.25.2 కోట్లకు కేకేఆర్ కొనుగోలు చేసింది. దీంతో అత్యంత ఖరీదైన విదేశీ ఆటగాడిగా గ్రీన్ రికార్డు సృష్టించాడు. అయితే ఐపీఎల్ చరిత్రలో రూ.27 కోట్లతో రిషభ్ పంత్ మొదటి స్థానంలో ఉన్నాడు. శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్ల ధర పలికి రెండో ప్లేస్‌లో ఉన్నారు. అన్‌క్యాప్డ్ ప్లేయర్లు కార్తిక్ శర్మ, ప్రశాంత్ వీర్‌లను సీఎస్కే రూ.14.2 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ప్రతి ఐపీఎల్ టీమ్‌లో అత్యంత ఖరీదైన భారతీయ ప్లేయర్లు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రపంచలోనే అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్). అన్ని లీగ్‌ల్లో ఐపీఎల్‌కు ఉన్న క్రేజే వేరు. భారతీయ ప్లేయర్లతో పాటు.. విదేశీ క్రికెటర్లు ఇందులో ఆడే అవకాశం దక్కాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో జరిగే ఐపీఎల్ వేలంలో.. ప్రతి ఏటా రికార్డులు మారుతూనే ఉన్నాయి. ముఖ్యంగా 2025 ఐపీఎల్ మెగావేలంతో పాటు.. ఇటీవల జరిగిన ఐపీఎల్ 2026 మినీ వేలం కూడా రసవత్తరంగా సాగింది. క్యాప్డ్‌తో పాటు అన్‌క్యాప్డ్ ప్లేయర్ల ధరలు కళ్లు చెదిరే స్థాయికి చేరుకున్నాయి. ఆసీస్ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ రికార్డు ధర పలికాడు. ఇతడిని కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.25.2 కోట్లకు కొనుగోలు చేసింది. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన విదేశీ ఆటగాడిగా కామెరాన్ గ్రీన్ రికార్డు సృష్టించడం విశేషం. ఆ తర్వాత స్థానంలో రూ.18 కోట్లు శ్రీలంక ఆటగాడు మతీష పథిరన నిలిచాడు. ఇతడిని కూడా కేకేఆర్ కొనుగోలు చేసింది. అన్‌క్యాప్డ్ ప్లేయర్లపై కూడా కనక వర్షం కురిసింది. మతీష పథిరన తర్వాత స్థానంలో ఇద్దరు భారతీయ అన్‌క్యాప్డ్ ప్లేయర్లు ఉన్నారు. యంగ్ క్రికెటర్లు కార్తిక్ శర్మ, ప్రశాంత్ వీర్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ. 14.2 కోట్ల చొప్పున వెచ్చింది కొనుగోలు చేసింది. వీరిద్దరే కాకుండా జమ్మూకాశ్మీర్ ప్లేయర్ ఆకిబ్ నబీ దార్, తేజస్వి దాహియా వంటి వారు కూడా మంచి ధర పలికారు. ఇక లియామ్ లివింగ్‌స్టోన్‌ను సన్ రైజర్స్ హైదరాబాద్ రూ.13 కోట్లుకు కొనుగోలు చేసింది. ఈ క్రమంలో అన్ని టీమ్స్‌లో కలిపి అత్యంత ఖరీదైన భారతీయ ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం.

- రుతురాజ్ గైక్వాడ్, సంజు శాంసన్ - రూ.18 కోట్లు (చైన్నై సూపర్ కింగ్స్)
- రింకు సింగ్ - రూ.13 కోట్లు (కోల్‌కతా నైట్‌రైడర్స్)
- అక్షర్ పటేల్ - రూ.16.5 కోట్లు (ఢిల్లీ క్యాపిటల్స్)
- శుభ్‌మన్ గిల్ - రూ.16.5 కోట్లు (గుజరాత్ టైటాన్స్)
- రిషబ్ పంత్ - రూ.27 కోట్లు (లక్నో సూర్ జెయింట్స్- ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధర పలికింది ఈ ప్లేయరే)
- జస్ప్రీత్ బుమ్రా - రూ.18 కోట్లు (ముంబై ఇండియన్స్)
- శ్రేయాస్ అయ్యర్ - రూ.26.75 కోట్లు (పంజాబ్ కింగ్స్ - ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యధిక ధర పలికింది ఈ ప్లేయరే)
- విరాట్ కోహ్లీ - రూ.21 కోట్లు (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు)
- అభిషేక్ శర్మ - రూ.14 కోట్లు (సన్ రైజర్స్ హైదరాబాద్.)
- యశస్వి జైస్వాల్ - రూ.18 కోట్లు (రాజస్థాన్ రాయల్స్)



## ‘గంభీర్ అసలు టీమిండియా కోచ్ కాదు..





దక్షిణాఫ్రికా చేతిలో భారత్ టెస్ట్ సిరీస్ ఓటమి నేపథ్యంలో గౌతమ్ గంభీర్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా టీమిండియా హెడ్ కోచ్‌పై మాజీ దిగ్గజం కపిల్ దేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గంభీర్ కోచ్ కాదని, మేనేజర్ మాత్రమేనని అన్నారు. ఆటగాళ్లకు టెక్నికల్ సూచనలు ఇవ్వడం కంటే.. ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కోచ్‌ల ముఖ్య కర్తవ్యమని అన్నారు. తన దృష్టిలో కోచ్‌లు అంటే.. తనకు స్కూల్, కాలేజీలో నేర్పిన వారే అని చెప్పారు. ఇటీవల దక్షిణాఫ్రికా చేతిలో భారత్ టెస్ట్ సిరీస్ కోల్పోయిన విషయం తెలిసిందే. భారత్‌లో దాదాపు 25 ఏళ్ల తర్వాత సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌ను 2-0 తేడాతో కైవసం చేసుకుంది. సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లో భారత్ చిత్తుగా ఓడిపోయిన తర్వాత వేళ్లన్నీ.. టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ వైపే చూపించాయి. ఈ ఓటమికి అతడే కారణమని.. వెంటనే హెడ్‌కోచ్ పోస్టు నుంచి తప్పుకోవాలని సోషల్ మీడియాలో క్రికెట్ అభిమానులు మండిపడ్డారు. అంతేకాకుండా ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20లో భారత్ ఓడిపోవడంతో విమర్శలు తీవ్రమయ్యాయి. తాజాగా టీమిండియా మాజీ దిగ్గజం కపిల్ కూడా గౌతమ్ గంభీర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. గంభీర్ అసలు కోచ్ కాదని.. ప్లేయర్ల మేనేజర్ అని అన్నాడు. గురువారం (డిసెంబర్ 18) ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (×జజ) సెంటినరీ సెషన్‌లో కపిల్ దేవ్ మాట్లాడారు. ఈ రోజుల్లో కోచ్‌ను తప్పుగా అర్థం చేసుకుంటున్నారన్నారు. “కోచ్ అనే పదాన్ని ఈ రోజుల్లో చాలా తేలికగా వాడుతున్నారు. గౌతమ్ గంభీర్ నిజంగా ఒక కోచ్ కాలేరు. ఆయన కేవలం జట్టుకు మేనేజర్‌గా ఉండగలరు. కోచ్ అంటే.. నాకు పాఠశాలలో, కాలేజీలో నేర్పిన వారే గుర్తుకొస్తారు. వాళ్లే నా కోచ్‌లు“ అని కపిల్ దేవ్ అన్నాడు. అంతేకాకుండా.. అంతర్జాతీయ స్థాయిలో ఆడే ఆటగాళ్లకు హెడ్ కోచ్ నుంచి టెక్నికల్ సూచనలు అవసరం లేదని కపిల్ చెప్పారు.“ఒకరు ఇప్పటికే లెగ్ స్పిన్నర్ లేదా వికెట్ కీపర్ అయినప్పుడు.. అలాంటి వారికి మీరు ఏం కోచింగ్ ఇస్తారు? గౌతమ్ గంభీర్.. ఒక లెగ్ స్పిన్నర్ లేదా వికెట్ కీపర్‌కు ఎలా కోచింగ్ ఇస్తారు?“ అని కపిల్ దేవ్ ప్రశ్నించారు. దీనికి బదులుగా.. ఆటగాళ్ల వ్యక్తిత్వాలను మేనేజ్ చేయడం.. సరైన వాతావరణాన్ని సృష్టించడం ముఖ్యమని కపిల్ తెలిపారు. వాళ్లు సాధించగలరని వాళ్లే నమ్మేలా చేయాలన్నారు. కాగా, ప్లేయర్లకు కంఫర్ట్, భరోసా ఇచ్చి.. మీరు ఇంకా బాగా చేయగలరు అని ఆత్మవిశ్వాసం పెంపొందిచాలని కపిల్ దేవ్ అన్నారు. తాను కోచ్‌ను ఇలాగే చూస్తానన్నారు.సెంచరీ చేసిన వారితో డిన్నర్ చేయను..ఈ సందర్భందగా తన నాయకత్వ శైలి గురించి చెప్పిన కపిల్ దేవ్.. ఫామ్‌లో లేని ఆటగాళ్లకు మద్దతు ఇవ్వడానికి తాను ప్రయత్నించానని చెప్పారు. ఎవరైనా సెంచరీ చేస్తే.. తాను వారితో డిన్నర్ చేయాల్సిన అవసరం లేదని.. ప్రదర్శన సరిగా చేయని వారితో సమయం గడపడానికి తాను ఇష్టపడతానన్నారు. సరిగా ఆడని ప్లేయర్లలో ఆత్మవిశ్వాసం పెంపొందిచడం జట్టు విజయంలో కీలకం అని అన్నారు. కోచ్‌ల ప్రధాన కర్తవ్యం ఆటగాళ్లకు సాంకేతిక విషయాలు నేర్పడం కంటే.. వారకి ప్లేయర్లలో ఆత్మవిశ్వాసం పెంపొందించి.. సపోర్టివ్ ఎన్విరాన్‌మెంట్ సృష్టించడమే అన్నారు.

## టీమిండియాకు డాషింగ్ ఓపెనర్ కావాలి..



టీమిండియా ఓపెనర్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా జట్టుకు దూరమైన విషయం తెలిసందే. ఈ నేపథ్యంలో బీసీసీఐ ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించింది. గిల్ స్థానాన్ని మరో డాషింగ్ ఓపెనర్‌తో భర్తీ చేయాలని భావిస్తోంది. ఈ స్లాట్‌కు యంగ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్, సంజు శాంసన్ పోటీ పడుతున్నారు. ఈ స్థానం కోసం రుతురాజ్ గైక్వాడ్ పేరు కూడా వినిపిస్తోంది. ఇక మిడిల్ ఆర్డర్ కోసం కేఎల్ రాహుల్, రింకూ సింగ్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. గత కొద్ది కాలంగా టీమిండియా ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ఫామ్‌పై విమర్శలు వస్తున్నాయి. ఆసియా కప్‌తో టీ20ల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన గిల్.. వరుసగా విఫలమవుతూనే ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లలో విఫలమయ్యాడు. దీనికి తోడు ఫుట్ ఇంజ్యూరీ అవడం వల్ల జట్టునుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అయితే నాలుగో టీ20లో గిల్ స్థానంలో సంజు శాంసన్‌కు టీమిండియా అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ పొగమంచు కారణంగా రద్దు అయింది. కాగా, గిల్ స్థానం ఖాళీ అవడంతో.. ఆ ప్లేస్‌ను భర్తీ చేసే అవసరం ఏర్పడింది. అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్ టీ20 మ్యాచ్ మాత్రమే కాకుండా.. జనవరి నుంచి జరగనున్న న్యూజిలాండ్ టీ20 సిరీస్, టీ20 వరల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుని కూడా ప్లేయర్లను ఎంపిక చేయాల్సి ఉంది. త్వరలో టీ20 వరల్డ్ కప్ జట్టును ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ఎవరిని ఎంపిక చేస్తారనే విషయంపై ఆసక్తి నెలకొంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం గిల్ ఆబ్సెన్స్‌ను బీసీసీఐ ఉపయోగించుకోవాలని అనుకుంటోంది. మంచి బ్యాటింగ్ కాంబినేషన్ సెటప్ చేయడానికి సద్వినియోగం చేయాలని భావిస్తోంది. అందుకోసం 2026 ఫిబ్రవరి లోపు జరిగే ప్రతి మ్యాచ్‌లో ట్రయల్స్ చేయాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే గిల్ తప్పుకోవడం వల్ల.. యంగ్ ప్లేయర్ యశస్వి జైశ్వాల్ ప్రయోజనం పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం టీ20 ఆడుతున్న తీరుకు.. జైస్వాల్ అగ్రెసివ్ బ్యాటింగ్ సరిపోతుందని క్రికెట్ పండితులు భావిస్తున్నారు. అయితే కేవలం జైస్వాల్ కాకుండా.. ఓపెనింగ్ స్లాట్‌కు సంజు శాంసన్‌ను కూడా పోటీలో ఉన్నాడు. ఇప్పటికే సంజు శాంసన్‌కు రాకరాక వచ్చిన అవకాశం మ్యాచ్ రద్దు కావడంతో చేజారిపోయింది. అయితే అతడి అగ్రెసివ్ బ్యాటింగ్ సామర్థ్యాన్ని కూడా మేనేజ్‌మెంట్ పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా బ్యాటింగ్-ఫ్రెండ్లీ భారత పిచ్‌లపై సంజు మంచి ఆప్షన్‌గా కనిపిస్తున్నాడు. ఓపెనర్లుగా సంజు, అభిషేక్ జోడీ 9.82 రన్‌రేట్‌తో 12 ఇన్నింగ్స్‌ల్లో 267 పరుగులు బాదిన విషయం తెలిసిందే. కాగా, ఈ స్లాట్‌ను భర్తీ చేయడానికి.. సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌లో మెరుపు సెంచరీ చేసిన ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌ను కూడా మర్చిపోలేం.కేవలం ఓపెనింగ్ స్లాట్ కోసమే కాకుండా మిడిల్ ఆర్డర్ వికెట్ కీపర్ కోసం కూడా బీసీసీఐ చూస్తోందట. ఈ స్థానంలో కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకోవడానికి బీసీసీఐ అనుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే రాహుల్ వన్డేల్లో చేసిన పర్ఫామెన్స్.. టీ20లో గనుక చేయగలిగితే.. ఆ స్లాట్ అతడితే అంటున్నారు విశ్లేషకులు. కేఎల్ రాహుల్‌తో పాటు ఈ స్లాట్ కోసం రింకూ సింగ్ పేరు కూడా వినిపిస్తోంది. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్ నుంచి రింకు సింగ్‌ను తప్పించిన విషయం తెలిసిందే. ఫామ్ వంటి కారణాల కంటే.. జట్టు కూర్పు కారణాల వల్లే అతడ్ని తప్పించారు. అయితే ఒత్తిడిలో ప్రశాంతంగా ఉండే స్వభావం, మ్యాచ్ ఫినిషింగ్ స్కిల్స్ వంటి కారణాల వల్ల రింకూను కూడా సెలెక్టర్లు పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. కాగా, బౌలింగ్ విభాగంలో ఎక్కువగా మార్పులు చేసే అవకాశం లేదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రోహిత్ శర్మను దాటేసిన ట్రావిస్ హెడ్..





యాషెస్ సిరీస్‌లో ఆసీస్ స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ అద్భుతమైన ఫామ్ కొనసాగిస్తున్నాడు. అడిలైడ్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో మెరుపు సెంచరీ చేశాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన ప్లేయర్ల జాబితాలో రోహిత్ శర్మను దాటేశాడు. అంతేకాకుండా అడిలైడ్ ఓవల్‌లోనూ పలు రికార్డులు సృష్టించాడు. కాగా, మూడోరోజు ఆట ముగిసేసరికి ఇంగ్లాండ్‌పై ఆసీస్ 356 పరుగుల ఆధిక్యం కొనసాగిస్తోంది. దీంతో మ్యాచ్‌పై ఆసీస్ పట్టు సాధించినట్లు అయింది. ఆస్ట్రేలియా వేదికగా ఇంగ్లాండ్-ఆస్ట్రేలియా మధ్య యాషెస్ టెస్ట్ సిరీస్ 2025-26 జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ దూకుడుగా ఆడుతున్నాడు. సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. అడిలైడ్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో.. హెడ్ మెరుపు సెంచరీతో అద్భుత ప్రదర్శన చేశాడు. తన హోమ్ గ్రౌండ్ అడిలైడ్ ఓవల్‌లో.. రఫ్ఫాడించాడు. ఈ క్రమంలో 146 బంతుల్లోనే తన 11వ టెస్టు సెంచరీని పూర్తి చేసుకున్నాడు. దీంతో టీమ్‌ఇండియా స్టార్ రోహిత్ శర్మ రికార్డును అధిగమించాడు. కాగా, మూడోరోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా నాలుగు వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది. దీంతో మొత్తంగా 356 అధిక్యంలో నిలిచింది. ట్రావిస్ హెడ్, అలెక్స్ కేరీ (52) క్రీజులో ఉన్నారు. తన అద్భుత సెంచరీతో రోహిత్ శర్మ రికార్డ్ బ్రేక్ చేశాడు ట్రావిస్ హెడ్. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక సెంచరీలు బాదిన ప్లేయర్ల లిస్టులో రోహిత్ శర్మ మందుండేవాడు. రోహిత్ మొత్తం 9 సెంచరీలు చేశాడు. ఇప్పుడా రికార్డును 10వ సెంచరీ బాది ట్రావిస్ హెడ్ అధిగమించాడు. కాగా, డబ్ల్యూటీసీలో అత్యధిక సెంచరీల రికార్డు ఇంగ్లాండ్ దిగ్గజం జో రూట్ పేరిట ఉంది. అతడు 22 సెంచరీలతో ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. రూట్ తర్వాత స్టీవ్ స్మిత్ 13 సెంచరీలతో తర్వాతి స్థానంలో ఉన్నాడు. కేన్ విలియమ్సన్, మార్నస్ లబుషేన్ చెరో 11 సెంచరీలు సాధించగా.. శుభ్‌మన్ గిల్, ట్రావిస్ హెడ్.. డబ్ల్యూటీసీలో 10 సెంచరీలు చొప్పున నమోదు చేశారు. కాగా, రోహిత్ శర్మను దాటేయడమే కాకుండా.. మరికొన్ని రికార్డులు సృష్టించాడు ట్రావిస్ హెడ్. అడిలైడ్ ఓవల్‌లో అత్యధిక టెస్టు సెంచరీలు చేసిన మూడో ప్లేయర్‌గా ఆసీస్ దిగ్గజాలు డేవిడ్ వార్నర్, అలన్ బోర్డర్, డేవిడ్ బూన్ సరసన నిలిచాడు. అలాగే ఈ గ్రౌండ్‌లో హెడ్‌కు ఇది నాలుగో టెస్టు సెంచరీ. ఈ జాబితాలో హెడ్ కంటే ముందు 7 సెంచరీతో మైఖేల్ క్లార్క్, 6 శతకాలతో రికీ పాంటింగ్ ముందున్నారు. ఇక ఆస్ట్రేలియాలోని ఒకే వేదికలో వరుసగా నాలుగు టెస్టు సెంచరీలు చేసిన ఐదో ప్లేయర్ కూడా ట్రావిస్ హెడ్ నిలవడం గమనార్హం.మరోవైపు, ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్ వెథరాల్డ్ (1) విఫలమయ్యాడు. దీంతో ఆస్ట్రేలియా ఆదిలోనే షాక్ తగిలినట్లు అయింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన మార్నస్ లబుషేన్ (13) కూడా ఎక్కువసేపు తేలిపోయాడు. ఈ సమయంలో ట్రావిస్ హెడ్, ఉస్మాన్ ఖవాజా(40) స్కోరు బోర్డును కాస్త పరుగులు పెట్టించారు. ఓవైపు వికెట్లు పడుతున్నా.. హెడ్ మాత్రం ఏ మాత్రం తడబడకుండా ఇంగ్లాండ్ చెమటలు పట్టించాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తమ రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్ల నష్టానికి 271 పరుగులు చేయగలిగింది.




## ఇరువురు భామల కౌగిలిలో రవితేజ..




మాస్ మహారాజా రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో ఫ్యామిలీ కామెడీతో అలరించడానికి వస్తున్నారు. కిశోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇద్దరు హీరోయిన్ల మధ్య నలిగిపోయే వ్యక్తిగా రవితేజ కామెడీ పండించనున్నారు. జనవరి 13న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఈ ఫ్యామిలీ కామెడీ ఎంటర్టైనర్ తెరకెక్కుతోంది. ఇందులో డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా చిత్ర బృందం శుక్రవారం టీజర్‌ని విడుదల చేసింది. అలానే రిలీజ్ డేట్ ని కూడా అనౌన్స్ చేశారు.ఇటీవల కాలంలో ఎక్కువగా మాస్ సినిమాల్లో నటించిన రవితేజ.. ఈసారి క్లాస్ చిత్రంతో అలరించడానికి వస్తున్నారని 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' టీజర్ తో క్లారిటీ వచ్చేసింది. ఇంట్లో ఇల్లాలు వంటిట్లో ప్రియురాలు టైపులో ఇద్దరు హీరోయిన్ల మధ్యలో నలిగిపోయే వ్యక్తిగా రవితేజ కనిపించారు. "వదిన వాళ్ల చెల్లి అంటే వైఫేగా" అంటూ తనదైన శైలిలో కామెడీ పండించారు. 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రాన్ని జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. జనవరి 9న 'ది రాజాసాబ్', 12న 'మన శంకర వరప్రసాద్ గారు', 14న 'అనగనగా ఒక రాజు', 'నారీ నారీ నడుమ మురారి' సినిమాలు సంక్రాంతి సీజన్ లో థియేటర్లలో సందడి చేయడానికి వస్తున్నాయి.

## వింటేజ్ లుక్‌లో మెగాస్టార్ చిరంజీవి..



సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి, నయనతార జంటగా నటిస్తోన్న ఈ చిత్రంపై మెగా ఫ్యాన్స్ చాలా ఆశలే పెట్టుకున్నారు. తాజాగా చిరంజీవికి చెందిన తాజా ఫోటోలు సోషల్‌మీడియాని షేక్ చేస్తున్నారు. అందులో చిరంజీవి స్టైలిష్ లుక్, స్వాగ్, ఎనర్జీకి అభిమానులు ఫిదా అవుతున్నారు. 'మన శంకర వరప్రసాద్ గారు' నుంచి ఇప్పటికే విడుదలైన 'మీసాల పిల్ల', 'ససిరేఖ' పాటలు మంచి స్పందన రాబట్టాయి. త్వరలో మూడో పాట విడుదల కానుంది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న ' మన శంకర వరప్రసాద్ గారు ' సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. హిట్ మెషిన్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసింది. విడుదలైన తొలి రెండు పాటలు 'మీసాల పిల్ల', 'శశిరేఖ' యూట్యూబ్‌తో పాటు సోషల్ మీడియాలో భారీ వ్యూస్‌తో ట్రెండ్ అవుతూ చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ముఖ్యంగా మాస్, ఫ్యామిలీ ఆడియన్స్‌కు కనెక్ట్ అయ్యేలా పాటలను డిజైన్ చేయడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. డిసెంబర్ చివరి వారంలో విడుదల కాబోతున్న మూడో పాటతో అంచనాలు ఇంకాస్త హైకి వెళ్లనున్నాయని అభిమానులు భావిస్తున్నారు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ సినిమాను షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా విడుదల చేసిన మెగాస్టార్ చిరంజీవి లేటెస్ట్ స్టిల్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫోటోల్లో చిరంజీవి స్టైలిష్‌గా, యూత్‌ఫుల్‌గా కనిపిస్తూ తన టైమ్‌లెస్ ఛార్మ్‌ను మరోసారి రుజువు చేశారు. వింటేజ్ లుక్‌తో పాటు గ్రేస్, ఎనర్జీ కలగలిపిన ఈ స్టిల్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా కాలం తర్వాత చిరంజీవి పూర్తి స్థాయి ఎంటర్‌టైనింగ్ అవతార్‌లో కనిపించనున్నారన్న విషయం ఈ ఫోటోల ద్వారా మరింత స్పష్టమైంది. " చిరంజీవిని ఇలాగే కదా మేం చూడాలనుకున్నాం' అంటూ మెగా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఆయన లుక్‌లో కనిపిస్తున్న క్లాసిక్ టచ్, స్వాగ్‌కి అనిల్ రావిపూడి స్టైల్ జత కలిస్తే సినిమా ఫుల్ మీల్స్ అవుతుందన్న నమ్మకం అభిమానుల్లో బలంగా కనిపిస్తోంది. ఈ సినిమాలో నయనతార హీరోయిన్‌గా నటిస్తుండటం మరో ప్రత్యేక ఆకర్షణ. చిరంజీవి ఉ నయనతార కాంబినేషన్‌పై కూడా ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి.

# ప్రేక్షకుల ముందుకొచ్చిన 'అవతార్ 3'..



డిసెంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చిన జేమ్స్ కామెరూన్ ప్రతిష్టాత్మక చిత్రం 'అవతార్: ఫైర్ అండ్ యాష్'కు మిశ్రమ స్పందన లభిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఓపెనింగ్స్ పరంగా బాక్సాఫీస్ వద్ద దూకుడు చూపుతోంది. ప్రేక్షకులు విజువల్స్, జ+×, సౌండ్ డిజైన్, పండోరా ప్రపంచాన్ని విస్తరించిన తీరు అద్భుతమని ప్రశంసిస్తున్నారు. అయితే కథ పరంగా కొత్తదనం లేదని, గత భాగాల తరహాలోనే సాగిందని కొందరు అభిప్రాయపడుతున్నారు. నిడివి ఎక్కువగా ఉందన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. అయినప్పటికీ సిల్వర్ స్క్రీన్‌పై లభించే విజువల్ అనుభవం కోసం ఈ సినిమాను థియేటర్‌లో చూడదగ్గ చిత్రంగా అభిమానులు చెబుతున్నారు. ప్రపంచ సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన జేమ్స్ కామెరూన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'అవతార్: ఫైర్ అండ్ యాష్' శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చింది. ఇప్పటికే రెండు భాగాలతో బాక్సాఫీస్ చరిత్ర సృష్టించిన అవతార్ ఫ్రాంచైజీకి ఇది మూడో చిత్రం కావడంతో రిలీజ్‌కు ముందే అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ముఖ్యంగా హాలీవుడ్‌తో పాటు ఇండియాలోనూ ఈ సినిమాకు భారీ క్రేజ్ కనిపించింది. అడ్వాన్స్ బుకింగ్స్, ఆన్‌లైన్ ట్రెండ్స్ చూస్తే అవతార్ 3 ఓపెనింగ్స్ విషయంలో భారీ రికార్డులు సృష్టిస్తుందనే అంచనాలు వినిపించాయి. ట్రేడ్ వర్గాల లెక్కల ప్రకారం, ఈ చిత్రం తొలి వారాంతంలోనే ప్రపంచవ్యాప్తంగా వందల మిలియన్ డాలర్ల గ్రాస్ సాధించే అవకాశాలు ఉన్నాయని అంచనా వేశారు. గత రెండు భాగాలు రెండు బిలియన్ డాలర్లకు పైగా వసూళ్లు సాధించిన నేపథ్యంలో, ఈ భాగం కూడా అదే దారిలో దూసుకెళ్తుందనే నమ్మకం వ్యక్తమైంది. అయితే భారీ అంచనాల మధ్య విడుదలైన 'అవతార్: ఫైర్ అండ్ యాష్'కు మిశ్రమ స్పందన లభిస్తోంది. తొలి షోలు పడిన వెంటనే ప్రేక్షకులు సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. చాలా మంది ఈ సినిమాను విజువల్ వండర్‌గా అభివర్ణిస్తున్నారు. పండోరా ప్రపంచాన్ని మరింత విస్తృతంగా చూపించిన తీరు, కొత్త తెగల పరిచయం, యాక్షన్ సన్నివేశాల స్కేల్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని కామెంట్స్ చేస్తున్నారు. ముఖ్యంగా జేమ్స్ కామెరూన్ మార్క్ మేకింగ్, అద్భుతమైన గ్రాఫిక్స్, సౌండ్ డిజైన్ సినిమాను థియేటర్లలో ప్రత్యేక అనుభూతిగా మార్చాయని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.అయితే కథ పరంగా మాత్రం ప్రేక్షకులు పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేయడం లేదు. గత భాగాలైన 'అవతార్' మరియు 'అవతార్: ది వే ఆఫ్ వాటర్'లో కనిపించిన కథా అంశాలే మళ్లీ ఈ చిత్రంలో రిపీట్ అయినట్లుగా అనిపించిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. "విజువల్స్ అద్భుతం కానీ కథలో కొత్తదనం లేదు" అనే కామెంట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరికొందరు మాత్రం రెండో భాగంతో పోలిస్తే మూడో భాగం కాస్త మెరుగ్గా అనిపించిందని, కానీ మొదటి 'అవతార్' స్థాయిలో మాత్రం లేదని పేర్కొంటున్నారు. నిడివి విషయంలోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# 'ఛాంపియన్' మూవీతో రోషన్ స్టార్ హీరో అవుతాడు



రోషన్ మేక హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో తెరకెక్కిన 'ఛాంపియన్' సినిమా ట్రైలర్‌ను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ గురువారం రాత్రి విడుదల చేశారు. ఫుట్‌బాల్ నేపథ్యంలో 1938 కాలంలో సాగే ఈ చిత్రం యాక్షన్ టచ్‌తో రూపొందిన స్పోర్ట్స్ డ్రామాగా ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ, తన 'మగధీర' ఎంత పెద్ద హిట్ అయిందో 'ఛాంపియన్' కూడా రోషన్‌కు అంతే పెద్ద విజయం సాధించాలని కోరుకున్నారు. రోషన్‌కు మంచి భవిష్యత్తు ఉండాలని నిర్మాత అశ్వనీదత్ ఆశాభావం వ్యక్తం చేశారు. హీరో రోషన్ ఈ సినిమా తనకు ప్రత్యేకమైనదని తెలిపారు. రోషన్ మేక కథానాయకుడిగా, ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో తెరకెక్కిన 'ఛాంపియన్' చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ గురువారం రాత్రి అట్టహాసంగా జరిగింది. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాలో అనస్వర రాజన్ కథానాయికగా నటించింది. 1938 కాలం నేపథ్యంలో, బైరాన్‌పల్లి గ్రామ చరిత్రతో ముడిపడిన కథతో, ఫుట్‌బాల్ ఆటను కేంద్రంగా చేసుకుని సాగే ఈ చిత్రం ఒక క్లాసిక్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిందని ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోంది. యాక్షన్ టచ్‌తో పాటు భావోద్వేగాలు, విజువల్ గ్రాండ్యూర్ కలగలిపిన ఈ సినిమాను చిన్న స్థాయి 'లగాన్'లా రూపొందించారన్న మాట వినిపిస్తోంది. ట్రైలర్ విడుదల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ చిత్ర బృందాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. "ఈ సినిమా పోస్టర్‌లో రోషన్‌ని చూస్తుంటే ఒక యూరోపియన్ యాక్షన్ హీరోలా అనిపించాడు. నాకు 'మగధీర' ఎంత పెద్ద హిట్ అయ్యిందో, రోషన్‌కు 'ఛాంపియన్' అంత పెద్ద విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అని అన్నారు. 'ఈ చిత్రం తర్వాత రోషన్ కచ్చితంగా స్టార్ హీరో అవుతాడు. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, కంటెంట్ నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి' అని చెప్పారు. "కథ 1938 కాలంలో జరుగుతుందంటేనే ఆసక్తికరం. రెండు మూడు సన్నివేశాల్లోనే రోషన్ నటనలో పరిణతి కనిపించింది. దర్శకుడు ప్రదీప్ వల్లే అలాంటి ప్రదర్శన సాధ్యమైంది" అంటూ ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా నిర్మాత అశ్వనీదత్ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. "స్టూడెంట్ నెంబర్ వన్‌తో జూ.ఎన్టీఆర్‌ను, గంగోత్రితో అల్లు అర్జున్‌ను, రాజకుమారుడుతో మహేష్ బాబును, చిరుతతో రామ్ చరణ్‌ను పరిచయం చేసిన ఘనత నాకు దక్కింది. మొదటి సినిమాతోనే ఇంత అద్భుతమైన ప్రయాణం అందుకున్న ఈ హీరోలందరికీ నా కృతజ్ఞతలు" అని అన్నారు. అలాగే వైజయంతీ మూవీస్ బ్యానర్‌లో అడుగుపెడుతున్న రోషన్ కూడా గొప్ప స్థాయికి ఎదగాలని, 'ఛాంపియన్' అతనికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరో రోషన్ మాట్లాడుతూ..."చాలా ఏళ్ల తర్వాత నేను చేస్తున్న సినిమా ఇది. ఇది మన తెలుగు వారి చరిత్ర, బైరాన్‌పల్లి వీరుల కథ. మైఖేల్ విలియమ్స్ పాత్రను నాకు అప్పగించిన దర్శకుడు ప్రదీప్‌కు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను" అని అన్నారు. ఈ పాత్ర తన జీవితంలో ప్రత్యేకంగా నిలిచిపోతుందని, ప్రేక్షకులు ఈ కథను తమదిగా భావిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. దర్శకుడు నాగ్ అశ్విన్ మాటలాడుతూ... వైజయంతీ మూవీస్ ప్రమాణాలకు తగ్గట్లే ఈ చిత్రాన్ని ఎంతో శ్రద్ధతో తీర్చిదిద్దారు. ప్రదీప్ చాలా ముఖ్యమైన కథను చెప్పబోతున్నారు" అన్నారు. మొత్తం మీద 'ఛాంపియన్' ట్రైలర్ విడుదలతో సినిమాపై అంచనాలు గణనీయంగా పెరిగాయి. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో దేశభక్తి, త్యాగం, పోరాటం వంటి అంశాలతో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో ఈ నెల 25న తేలనుంది.

# బోయపాటికి అల్లు అర్జున్ హ్యాండ్ ఇచ్చేశాడా!

బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'అఖండ 2: తాండవం' చిత్రానికి మిశ్రమ స్పందన లభించడంతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి ఫలితం రాలేదన్న టాక్ వినిపిస్తోంది. దీని ప్రభావం దర్శకుడి తదుపరి ప్రాజెక్టులపై పడిందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో అల్లు అర్జున్‌తో 'సరైనోడు' వంటి భారీ హిట్ ఇచ్చిన బోయపాటి, మరోసారి బన్నీతో సినిమా చేయాలనుకోగా ఇప్పుడు పరిస్థితులు మారాయి. 'పుష్ప' తర్వాత పాన్ ఇండియా చిత్రాలపైనే బన్నీ ఫోకస్ పెట్టడంతో పాటు 'అఖండ 2' ఫలితం ఈ కాంబోకు బ్రేక్ పడేందుకు కారణమైందన్న చర్చ నడుస్తోంది. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కి ఇటీవల విడుదలైన ' అఖండ 2 : తాండవం' చిత్రానికి ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన లభించింది. ఓపెనింగ్ డేస్‌లో బాలకృష్ణ అభిమానుల ఉత్సాహంతో థియేటర్లలో హడావుడి కనిపించినా, కథా బలం, ట్రీట్‌మెంట్‌పై వచ్చిన భిన్నాభిప్రాయాలు బాక్సాఫీస్ పరుగును ఆశించిన స్థాయిలో నిలబెట్టలేకపోయాయి. ఫస్ట్ వీకెండ్‌లో కలెక్షన్లు గౌరవప్రదంగా ఉన్నప్పటికీ ఆ తర్వాతి రోజుల్లో డ్రాప్ కనిపించింది. ముఖ్యంగా "పాత్ర గొప్పదే కానీ కథ పరిమితంగా ఉంది" అన్న విమర్శలు సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపించాయి. దీంతో బోయపాటి శ్రీను పెట్టుకున్న అంచనాలకు తగ్గ ఫలితం రాలేదన్న టాక్ ఇండస్ట్రీ వర్గాల్లో బలపడింది. ఇక వెనక్కి చూస్తే, స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ఉ మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబోలో వచ్చిన 'సరైనోడు' సినిమా అప్పట్లో సంచలన విజయాన్ని నమోదు చేసింది. బన్నీ ఎనర్జీ, బోయపాటి మాస్ మేకింగ్ కలిసి ఆ చిత్రం భారీ హిట్‌గా నిలిచింది. ఆ విజయం తర్వాత గీతా ఆర్ట్స్ బోయపాటి శ్రీనుకు అడ్వాన్స్ ఇచ్చి మరో ప్రాజెక్ట్‌పై చర్చలు జరిపిందని అప్పట్లో వార్తలొచ్చాయి. 'సరైనోడు'కు సీక్వెల్ ఆలోచన కూడా ఒక దశలో నడిచింది. ఈ నేపథ్యంలోనే బోయపాటి మరోసారి అల్లు అర్జున్‌ని డైరెక్ట్ చేయనున్నట్లు ఇండస్ట్రీలో చర్చ జరిగింది. అయితే పరిస్థితులు వేగంగా మారాయి. 'పుష్ప' సిరీస్ సూపర్ సక్సెస్ తర్వాత అల్లు అర్జున్ క్రేజ్ పాన్ ఇండియా స్థాయికి చేరింది. ఉత్తరాదితో పాటు దేశవ్యాప్తంగా బన్నీకి మార్కెట్ పెరిగింది. దాంతో ఆయన టార్గెట్ అంతా భారీ స్కేల్, పాన్ ఇండియా ప్రాజెక్టులపైనే కేంద్రీకృతమైంది. ఈ క్రమంలో అట్లీతో కొత్త సినిమా వంటి ప్రాజెక్టులు లైనప్‌లోకి వచ్చాయి. ఇలాంటి సమయంలో బోయపాటిఉబన్నీ తాజా కాంబోపై స్పష్టత రావాల్సి ఉండగా, 'అఖండ 2' ఫలితం ఆ సమీకరణాలను మార్చిందన్న కథనాలు వినిపిస్తున్నాయి. ఇటీవల అల్లు అర్జున్ అమెరికా వెళ్లే ముందు 'అఖండ 2' సినిమా చూసి బోయపాటి శ్రీనును కలవాలనుకున్నారని, కానీ సినిమా టాక్ మిశ్రమంగా ఉండటంతో ఆ ప్లాన్ మారిందని గుసగుసలు వినిపించాయి. సినిమా చూడకుండా నేరుగా విదేశాలకు వెళ్లిపోయారని కొందరు చెబుతున్నారు. ఇదంతా చూస్తే, 'అఖండ 2' ఫలితమే బన్నీఉ బోయపాటి రీ కాంబోకు అడ్డంకిగా మారిందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. "ఓవర్ ఎక్స్‌పెక్టేషన్స్, కథలో కొత్తదనం లోపించడం" వంటి విమర్శలు ఈ నిర్ణయాలపై ప్రభావం చూపాయన్న అభిప్రాయం నెటిజన్లలో కనిపిస్తోంది. మరోవైపు, గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో బోయపాటి శ్రీను ఉ బాలకృష్ణ కాంబినేషన్‌లో కొత్త ప్రాజెక్ట్ చర్చల దశలో ఉందన్న రూమర్స్ ఉన్నాయి. అయితే అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బాలయ్య ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ పీరియాడికల్ మాస్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు. ఈ చిత్రంలో లేడీ పవర్‌స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా.. 'మహారాజు' అనే టైటిల్ పరిశీలనలో ఉందని వార్తలొస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ తర్వాత 'ఆదిత్య 999' లైనప్‌లో ఉంది. తదుపరి చిత్రంపై "పది రోజుల్లో గుడ్ న్యూస్ చెబుతా" అని బోయపాటి చెప్పినా ప్రస్తుతానికి దానిపై క్లారిటీ లేదు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో 'స్కంద 2' సీక్వెల్‌పైనా ఆయన స్పందించారు గానీ ఫస్ట్ పార్ట్ డిజాస్టర్ కావడంతో మేకర్స్ అంత సాహసం చేస్తారా అన్నది అనుమానమే. మొత్తం మీద, ఒక్క సినిమా ఫలితం తర్వాతి అవకాశాలపై ఎలా ప్రభావం చూపుతుందో మరోసారి ఈ పరిణామాలు గుర్తు చేస్తున్నాయి.



Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com